

## త్వరలోనే 'సూపర్' సేవలు

- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- కలెక్టర్ తో కలిసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల పరిశీలన

05

- మాజీ మావోయిస్టుల పునరావసం గురించి సీఎంతో చర్చించాం
- కొన్నింటిని సీఎం ఒప్పుకున్నారు.. కొన్ని నెరవేర్చలేమని తేల్చిచెప్పారు.
- భేటీ అనంతరం మీడియాతో మావోయిస్టు పార్టీ మాజీ చీఫ్ దేవ్‌జీ

## తుపాకీ సిద్ధాంతం దండగ

02




సంపుటి :03 | సంచిక :27 | పేజీలు :06 | www.aksharadarbar.com

# అక్షర దర్బార్

Voice of the People

శుక్రవారం 27, ఫిబ్రవరి 2026

వెల ₹5


## పుష్కరాలపై ముందస్తు ప్రణాళికలు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- గోదావరి నది పుష్కర ఘాట్ ల పరిశీలన

03



## డీలర్లను నియమించండి

- ఆర్డీవోలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశాలు
- జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సమీక్ష

03



హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శుక్రవారం మావోయిస్టు పార్టీ మాజీ సుప్రీం కమాండర్ దేవ్‌జీ, పార్టీ మాజీ అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న, నూనె నరసింహారెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ చర్చలు రాష్ట్ర భవిష్యత్తుపై కొత్త సంకేతాలు పంపుతున్నాయి. సాయుధ పోరాట మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వీరంతా ఇప్పుడు ప్రజాస్వామ్య పంథాలో అడుగులు వేయాలని భావిస్తున్నారు. మాజీ మావోయిస్టులు ప్రధానంగా పొలిటికల్ ఎజెండాపై చర్చ జరుగినట్లు తెలిసింది. ఎందుకంటే.. సచివాలయంలోకి వెళ్తున్నప్పుడు సీఎంతో ఏం చర్చిస్తారని మీడియా ప్రతినిధులు అడగ్గా.. పొలిటికల్ ఎజెండా అని దేవ్‌జీ చెప్పారు. ఆయన వ్యాఖ్యలను బట్టి త్వరలో వీరంతా కలిసి ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు వెలువడ్డాయి.


– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

# ప్రజాస్వామ్య పంథాలోకి మాజీ మావోలు?

- సీఎం రేవంత్‌తో ఆరుగురు అగ్రనేతల భేటీ
- రాజకీయ వర్గాల్లో పెను సంచలనం
- పొలిటికల్ అజెండా పైనే ప్రధాన చర్చలు
- మీడియాకు స్పష్టం చేసిన దేవ్‌జీ

02

- రాజకీయ వేదిక ఏర్పాటైతే ప్రజల మద్దతు సులభమే
- బీహార్‌లో సీన్ రిపీట్ అయ్యే అవకాశం?
- 2020 ఎన్నికల్లో 16 సీట్లు సాధించిన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ
- జార్ఖండ్‌లో జేఎంఎంది అదే బాట.. తెలంగాణలోనూ సాధ్యమంటున్న విశ్లేషకులు



## కడిగిన ముత్యంలా బయటకు వచ్చా

- లిక్కర్ స్కాం ఫేక్ అని ముందు నుంచీ చెప్తున్నా
- నేను ఎంతో మానసిక క్షోభను అనుభవించా
- అవమానాలు ఎదుర్కొన్నా.. రాజకీయ దురుద్దేశంతోనే నాపై కేసులు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

05



## కల్వకుంట్ల కవితకు క్లీన్ చిట్

- ఆమెతో మొత్తం 23 మందికి ఊరట
- లిక్కర్ స్కాం కేసును కొట్టేసిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- చార్జీషీటుకు, సమర్పించిన ఆధారాలకు పొంతనలేదని సీబీఐకి అక్షింతలు

05





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మావోయిస్టు నేతలు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి, చంద్రన్న సుజాతక్క, దామోదర్, నరసింహారెడ్డి. చిత్రంలో కేకే, వేం నరేందర్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు

# ప్రజాస్వామ్య పంథాలోకి మాజీ మావోలు?

## సీఎం రేవంత్‌తో ఆరుగురు అగ్రనేతల భేటీ

- రాజకీయ వర్గాల్లో పెను సంచలనం
- పొలిటికల్ అజెండాపైనే ప్రధాన చర్చలు
- మీడియాకు స్పష్టం చేసిన దేవ్‌జీ
- రాజకీయ వేదిక ఏర్పాటైతే ప్రజల మద్దతు సులభమే
- బీహార్‌లో సీన్ రిపీట్ అయ్యే అవకాశం?
- 2020 ఎన్నికల్లో 16 సీట్లు సాధించిన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ
- జార్ఖండ్‌లో జేఎంఎంది అదే బాట.. తెలంగాణలోనూ సాధ్యమంటున్న విశ్లేషకులు

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శుక్రవారం మావోయిస్టు పార్టీ మాజీ సుప్రీం కమాండర్ దేవ్‌జీ, పార్టీ మాజీ అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న, నూనె నరసింహారెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ చర్చలు రాష్ట్ర భవిష్యత్తుపై కొత్త సంకేతాలు పంపుతున్నాయి. సాయుధ పోరాట మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వీరంతా ఇప్పుడు ప్రజాస్వామ్య పంథాలో అడుగులు వేయాలని భావిస్తున్నారు. మాజీ మావోయిస్టులు ప్రధానంగా పొలిటికల్ ఎజెండాపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఎందుకంటే.. సచివాలయంలోకి వెళ్తున్నప్పుడు సీఎంతో ఏం చర్చిస్తారని మీడియా ప్రతినిధులు అడగ్గా.. పొలిటికల్ ఎజెండా అని దేవ్‌జీ చెప్పారు. ఆయన వ్యాఖ్యలను బట్టి త్వరలో వీరంతా కలిసి ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు వెలువడ్డాయి.

### - బీహార్లో గ్రాండ్ సక్సెస్

భారతదేశ రాజకీయ ముఖచిత్రంలో సాయుధ పోరాట మార్గాన్ని వీడి, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నో మావోయిస్టు అనుబంధ సంస్థలు, లేదా మావోయిస్టు సానుభూతి వర్గాలు ప్రజాస్వామ్యంలోకి వచ్చాయి. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియలోనూ పాల్గొని సక్సెస్ అయ్యారు. కొన్నిచోట్ల ఆయా పార్టీలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా ఈ పరిణామాలు బీహార్ వంటి రాష్ట్రాల్లో స్పష్టంగా కనిపించాయి. బీహార్‌లో ఒకప్పుడు మావోయిస్టు పార్టీ సానుభూతి పార్టీగా ఉన్న సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ 2020లో ప్రజాస్వామ్య మార్గంలోకి వచ్చింది. సాయుధ పోరాటాలకు మద్దతు ఇవ్వడం పక్కన పెట్టి అదే సంవత్సరం సమహా ఘట్బంధన్' (ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి)తో జట్టు కట్టింది. ఈ ఎన్నికల్లో కూటమితో నిమిత్తం లేకుండా సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఏకంగా 12 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుని సంచలనం సృష్టించింది. నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి ప్రజా సమస్యలపై వారు చేసిన పోరాటాలు వారిని విజయతీరాలకు చేర్చాయి. ఇలాంటి ఉదాహరణ ఒక్క బీహార్‌కే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రమైన జార్ఖండ్‌లోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.

### - జార్ఖండ్ లోనూ విజయం

జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) పార్టీ కొన్ని సందర్భాల్లో మావోయిస్టు సానుభూతిపరుల మద్దతు లభించగా, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అక్కడ కూడా తన ప్రభావాన్ని చూపుతూ కొన్ని స్థానాల్లో విజయం సాధించింది. 2024 జార్ఖండ్ ఎన్నికల్లోనూ ఈ పార్టీ కొన్ని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవడం వారి ఎదుగుదలకు నిదర్శనం. ఇక ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రత్యక్షంగా మావోయిస్టు పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకపోయినప్పటికీ, ఆ భావజాలం ఉన్న నాయకులు విడివిడిగా కొత్త పార్టీలు పెట్టుకోవడం లేదా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేయడం మనం చూశాం. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో 'జనశక్తి' వంటి గ్రూపుల నుంచి వచ్చిన వారు, ఛత్తీస్‌గఢ్‌లో గిరిజన హక్కుల కోసం పోరాడే స్వచ్ఛంద సంస్థల నాయకులు ప్రజాస్వామ్య మార్గంలోకి వచ్చి చట్టసభల్లో అడుగుపెట్టారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, ఓటు ద్వారానే వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చనే నమ్మకం పెరగడం ఈ పరిణామాలకు ప్రధాన కారణం. గతంలో సాయుధ విప్లవం ద్వారా సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన కొన్ని శక్తులు, కాలక్రమేణా ఎన్నికల రాజకీయాల ద్వారానే అణగారిన వర్గాల గళాన్ని వినిపించవచ్చని నిర్ణయించుకున్నాయి. ఈ క్రమంలోనే పలు చిన్న చిన్న గ్రూపులు ఏకమై బలమైన రాజకీయ పక్షాలుగా అవతరించాయి.

### - మాజీల అంచనాలు ఇవే..

**తెలంగాణలో అణగారిన వర్గాల గళాన్ని వినిపించేందుకు ఒక బలమైన రాజకీయ పక్షం అవసరమని మాజీ మావోయిస్టులు భావిస్తున్నట్లు తెలసింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన ఈ సమావేశంలో తమ రాజకీయ పునరేకీకరణపై వీరు చర్చించి ఉంటారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మాజీ మావోయిస్టులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి పార్టీని స్థాపించేందుకు ప్రభుత్వ సహకారాన్ని వీరు కోరి ఉండవచ్చు. క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, ముఖ్యంగా భూమి, ఉపాధి వంటి అంశాలపై పోరాటం చేసేందుకు ఒక వేదికను నిర్మించాలని వీరు యోచిస్తున్నారు. తమపై ఉన్న ఆంక్షల తొలగింపుతో పాటు స్వేచ్ఛగా రాజకీయ కార్యకలాపాలు సాగించేందుకు సీఎం నుంచి సానుకూల హామీని వీరు ఆశించి ఉంటారు. రాష్ట్రంలో ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న అతికొద్ది మందిని కూడా బయటకు తీసుకువచ్చే వ్యూహాన్ని వీరు సీఎంతో పంచుకునే అవకాశం ఉంది. మావోయిస్టు సిద్ధాంతాలను ప్రజాస్వామ్య విలువలతో మేళవించి ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.**

## మావోయిస్టుల లొంగుబాట్లపై

# అసెంబ్లీలో స్పందిస్తా !

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షరదర్బార్, హైదరాబాద్ : మాజీ మావోయిస్టు అగ్రనే తలతో సచివాలయంలో జరిగిన చారిత్రాత్మక భేటీ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల లొంగుబాట్లు, వారికి కల్పించాల్సిన పునరావాస ప్యాకేజీపై త్వరలోనే శాసనసభ వేదికగా సమగ్ర ప్రకటన చేస్తానని ఆయన వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మాజీ మావోయిస్టు నేతలకు సచివాలయంలోకి సాదర స్వాగతం పలికి భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారు చట్ట పరిధిలో ఉంటూ సమాజ సేవలో ఏ రకమైన కార్యక్రమాలైనా చేసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే, చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో మార్పు కోరుకునే ఎవరికైనా ప్రభుత్వ సహకారం ఉంటుందని ఆయన సంకేతాలిచ్చారు. సాయుధ పోరాట మార్గాన్ని వీడిన తాము, రాజకీయ వేదిక ద్వారా ప్రజల సమస్యలపై పోరాడతామని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి వంటి ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఈ చర్చలు రాష్ట్రంలో కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది.

# తుపాకీ సిద్ధాంతం దండగ

- మాజీ మావోయిస్టుల పునరావసంపై సీఎంతో చర్చించాం
- కొన్నింటిని సీఎం ఒప్పుకున్నారు.. కొన్ని నెరవేర్చలేమని తేల్చిచెప్పారు.
- మీడియాతో మావోయిస్టు పార్టీ మాజీ చీఫ్ దేవ్ జీ



అక్షరదర్బార్, హైదరాబాద్ : ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో తుపాకీ పట్టుకుంటే ఇకపై నడవదని, ఆ ఉద్యమం దండగ అని మావోయిస్టు పార్టీ మాజీ చీఫ్ తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. సాయుధ పోరాట మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చే వారి కోసం ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యమంత్రితో జరిగిన ఈ సమావేశంలో మాజీ మావోయిస్టుల పునరావాసంపై దేవ్‌జీ పలు విజ్ఞప్తులు చేశారు. లొంగిపోయిన వారికి ఇచ్చే రివార్డు మొత్తాన్ని రూ.కోటికి పెంచాలని, అలాగే ప్రతి ఒక్కరికీ ఐదు ఎకరాల సాగు భూమిని కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అయితే, ఐదు ఎకరాల భూమి ఇవ్వడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని సీఎం స్పష్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి బదులుగా ఇల్లు, ఉద్యోగం, గౌరవప్రదమైన జీవనభృతి కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని దేవ్‌జీ పేర్కొన్నారు. ప్రభుత్వం అనుమతినిస్తే తాము జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను కలిసి మాట్లాడతామని ఆయన తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న వారు కూడా బయటకు వచ్చి ప్రజాస్వామ్య మార్గంలోకి రావాలని కోరుతూ త్వరలోనే తామందరం కలిసి ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ భేటీలో దేవ్‌జీతో పాటు మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క వంటి కీలక మాజీ నేతలు పాల్గొన్నారు. విప్లవ మార్గాన్ని వీడి వచ్చిన వీరు, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ రకమైన పాత్ర పోషిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- బకాయిలు 745 కోట్లు విడుదల
- తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం



అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ. 745 కోట్ల బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఈ నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా పెండింగ్ బకాయిలను విడత ల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మాట నిలబెట్టుకుంటూ తాజాగా ఈ భారీ మొత్తాన్ని మంజూరు చేయడంతో ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉద్యోగుల బకాయిలతో పాటు క్షేత్రస్థాయిలో పాలనను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి సైతం రూ. 389 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పను లు వేగవంతం కానున్నాయి. ఉద్యోగుల సంక్షేమం, స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను వెచ్చించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అటు ఉద్యోగులకు, ఇటు గ్రామీణ పాలనా యంత్రాంగానికి పెద్ద ఊరట లభించినట్లయింది.

# డీలర్లను నియమించండి

- ఆర్డీవోలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశాలు
- జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సమీక్ష



అక్షరదర్బార్, హనుమకొండ : జిల్లాలో ఆహార భద్రత చట్టం సమర్థవంతంగా అమలు కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంఎల్ఎస్ పాయింట్లు, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలకు బియ్యం పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని కలెక్టర్ ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది వివరాలు, పీడీఎస్ బియ్యం పంపిణీలో అక్రమాలపై నమోదైన కేసుల స్థితిగతులను జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి. వాజిద్ అలీని అడిగి తెలుసుకున్నారు.

**- ఖాళీగా ఉన్న షాపులకు..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం డీలర్ల నియామకానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. పాత బియ్యం నిల్వల (ఓల్డ్ స్టాక్) వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. వర్షాల కారణంగా హాస్టళ్లు, పాఠశాలల్లో ఎక్కడైనా బియ్యం దెబ్బతిన్నట్లయితే, వెంటనే ప్రత్యామ్నాయంగా నూతన బియ్యం సరఫరా చేయాలని, సంబంధిత వివరాల ను జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్కు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ రవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి వాజిద్ అలీ, జెడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డీఆర్డీఓ మేన శ్రీను, డీఈఓ గిరిరాజు గౌడ్, ఎన్జీవో ప్రతినిధి డాక్టర్ అనిత రెడ్డి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ ప్రవేశాలపై ఇంటింటి ప్రచారం

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ విద్యాసంస్థల్లో 2026–27 విద్యాసంవత్సర ప్రవేశాల సందర్భంగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదో తరగతిలో అన్ని వర్గాలకు, 6–8 తరగతుల్లో మైనారిటీ విద్యార్థులకు ఖాళీల మేరకు ప్రవేశా లు ఉన్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. ఓగులాపూర్లోని పరకాల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చుల కోసం విద్యార్థుల పేర్లు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎ.కె. సంపత్కుమార్, మైమునా బేగం, జాఫర్ రిజ్వి పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆరుగురికి జైలుశిక్ష

అక్షర దర్బార్, శాయంపేట: డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఆరుగురికి పరకాల కోర్టు జైలు శిక్షలు, జరిమానాలు విధించినట్లు శాయంపేట ఎస్ఐ జె. పరమేశ్వర్ తెలిపారు. అద్దిపర్ల మహేందర్కు రూ.1500 జరిమానాతో పాటు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, మాసంపల్లి కిషన్రావుకు రూ.2000 జరిమానాతో మూడు రోజుల జైలు శిక్ష, ఎన్. రెడ్డి రాజిరెడ్డికి రూ.2000 జరిమానాతో మూడు రోజుల జైలు శిక్ష విధిం చారు. మరో ముగ్గురు పరికి రవి, వావిల్లా కొమురయ్య, మార్క రమేష్లకు మొత్తం రూ.3700 జరిమానా విధించినట్లు సెకం డ్ క్లాస్ ఇన్చార్జ్ మేజిస్ట్రేట్ మరియు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీవల్లి శైలజ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం రూ.9700 జరిమానా విధించగా, ముగ్గురిని జైలుకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పుష్కరాలపై ముందస్తు ప్రణాళికలు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- గోదావరి నది పుష్కర ఘాట్ ల పరిశీలన



అక్షరదర్బార్, ఏటూరునాగారం: గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏటూరునాగారం, మంగపేట మండలాలలోని చుంచుపల్లి , మల్లూరు, పోదుమూరు, రామన్నగూడెం, ముళ్ళకట్ట పుష్కర ఘాట్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 2027 లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల సందర్భంగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్ల నిర్మాణాలు, మరమ్మత్తు పనులు, భక్తుల కోసం ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్ర ప్రతిపాదనలను సిద్ధం చేసి వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ముఖ్యంగా ప్రతి ఘాట్ వద్ద భక్తులకు తాగునీరు, లైటింగ్, మరుగుదొడ్లు, రవాణా మార్గం, పార్కింగ్ స్థలాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఇతర సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, తహసిల్దార్ రవీందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం

- ఇఫ్టూ రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయండి
- ఇఫ్టూ నేత కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపు

అక్షరదర్బార్, ఇనుగుర్తి: మార్చి 1వ తేదీన కేసముద్రంలో నిర్వహించనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని ఇఫ్టూ నాయకుడు కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన ఇనుగుర్తిలో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు లాభం చేకూర్చేలా 4 లేబర్ కోడ్లను తీసుకురావడం అన్యాయమన్నారు. అసంఘటిత రంగ కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని, కార్మికులు తమ వేతనాలు, సదుపాయాల కోసం పోరాడే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆరేళ్లుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అందుకే కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కరీం, చిన్న మౌలానా, ఇమామ్, దేశ్ల, హుస్సేన్ బీబీ, యాకూబీ పాల్గొన్నారు.



# బంగారు భవిష్యత్తుకు విద్యార్థి దశే పునాది

- సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఎంఈవో రూపారాణి
- ఇనుగుర్తి హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన

అక్షర దర్బార్, ఇనుగుర్తి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ జంగా రూపారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన పద్ధతులపై తమ అనుభవాలను పంచుకున్నారు. డీఈఓగా గౌతమ్, డిప్యూటీ డీఈఓగా మౌనిష, ఎంఈఓగా నవ్యశ్రీ, హెడ్మాస్టర్గా ఉదిత్, పీడీలుగా రామ్ చరణ్, వంటి బాధ్యతలు నిర్వహించి ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రూపారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నేర్చుకున్న విలువలే భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, న్యాయ నిర్ణేతలు రాములు, సారంగపాణి, అమీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ Voice of the people



## సీసీ రోడ్ పనులు ప్రారంభం

అక్షర దర్బార్ వెంకటాపూర్ : మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు కోటి రూపాయల సిసి రోడ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,రామప్ప చైర్మన్ ఐలయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు చెన్నోజ్ శ్రీను, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కోటి, యూత్ నాయకులు జాకీర్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకంలో భాగంగా లబ్ధిదారులు నిర్దేశించిన ప్రమాణాల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి పథకం ప్రయోజనాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దొంతుల కరుణాదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ, టీడీపీ కోవర్టు

### - మాల సంఘాల జేఏసీ

అక్షరదర్బార్, హనుమకొండ: బీజేపీ, టీడీపీకి కోవర్టుగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అశాస్త్రీయ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలను అణచివేస్తున్నారని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు ఆరోపించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, రోస్టర్ పాయింట్ల అమలు వల్ల మాలలు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వర్గీకరణ పేరుతో మాలల హక్కులను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వం తక్షణమే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బండి అశోక్, కంకణాల సంతోష్, దండు మోహన్, పానుగంటి లక్ష్మీనారాయణ, దండ్రి శ్రీనివాస్, గురిమిల్ల రాజు, శేషాద్రి నాగులు కునముల్ల అనిత, దావా రవి పాల్గొన్నారు.



## గణపురం- హైదరాబాద్ బస్ సర్వీస్ ప్రారంభం

అక్షరదర్బార్, గణపురం: గణపురం నుంచి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీసును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా శుక్రవారం గణపురం బస్ స్టాండ్‌లో ప్రారంభించారు. గణపురం బస్ స్టాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు.





## 'తేజస్వి'లో అలరించిన సైన్స్ ఎక్స్‌పో

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రశాంత్ నగర్‌లోని తేజస్వి సీబీఎస్ఈ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు తమ చిట్టి చేతులతో రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు సందర్శకులను అలరించాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, స్మార్ట్ సిటీ నమూనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచనను స్పష్టంగా వివరిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఇతర పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందించిన సందర్శకులు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గంట కళావతి

అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన అజ్మీర విజయ–బలరాం నాయక్ దంపతుల కుమారుడు సాయి కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని డీపీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివాహ విందులో పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు



## ఉపాధ్యాయుల వేతనాలపై ఖండన

అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా నడికూడ మండల పీఆర్‌టీయూ–టీఎస్ నాయకులు విద్యా కమిషన్ రిపోర్ట్‌లో ఉపాధ్యాయుల వేతనాలు అధికమని పేర్కొనడాన్ని ఖండించారు. మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్ విడుదల చేసిన ప్రకటనలో ఉపాధ్యాయుల వేతనం ఖర్చు కాక దేశ భవిష్యత్తుకు పెట్టుబడని తెలిపారు. పదోన్నతులు సీనియారిటీ ఆధారంగానే కొనసాగించాలని, హెచ్‌ఎం పోస్టులను పదోన్నతి ద్వారానే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ అర్హతల నిర్ణయాధికారం ఎన్‌సీటీఈకే ఉందని స్పష్టం చేశారు.

## మల్లారెడ్డిపల్లిలో మహిళ మృతి



అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని మల్లారెడ్డిపల్లికి చెందిన యాట నాగమణి శుక్రవా రం మృతిచెందారు. కాగా, విషయం తెలిసిన వెంటనే మాజీ కౌన్సిలర్ శనిగరం రజిని–నవీన్ మృతురాలి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. వారితో పాటు వార్డు అధ్యక్షుడు చట్ల వెంకటేశ్వర్లు, అల్తాఫ్, రాయబారపు, అనిల్, రంజిత్‌కుమార్, యేసు, సాహిని, బండారి కోమల, జరీనా పాల్గొన్నారు.

## కుమ్మెర జాతరలో పసిపాప మృతి బాధాకరం


- దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి
- పరకాల 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి



అక్షరదర్బార్, పరకాల: నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గట్టు మల్లన్న జాతర సందర్భంగా బీసీ కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం అత్యంత దారుణమని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మెర గ్రామానికి చెందిన బీసీ (చాకలి) అమాయక కుటుంబంపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధ్యులపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో సత్తాచాటిన లిఖిత్ శ్రీహర్ష

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా స్కాలర్‌షిప్ ఫలితాల్లో మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థి చిట్యాల లిఖిత్ శ్రీహర్ష అద్భుత ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం జీవీవీ సత్యనారాయణ విద్యార్థిని అభినందించి, మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బి.జయరాం, బి.నాగమణి, సీహెచ్ఎస్ నరసింహారావు, రామకోటి, తల్లిదండ్రులు చిట్యాల చక్రి–రోజా తదితరులు పాల్గొన్నారు.





# కడిగిన ముత్యంలా బయటకు వచ్చా

- లిక్కర్ స్కాం ఫేక్ అని ముందు నుంచీ చెప్తున్నా
- నేను ఎంతో మానసిక క్షోభను అనుభవించా
- అవమానాలు ఎదుర్కొన్నా.. రాజకీయ దురుద్దేశంతోనే నాపై కేసులు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

అక్షరదర్బార్, హైదరాబాద్ :

లిక్కర్ స్కాం కేసు నుంచి తాను కడిగిన ముత్యంలా బయటకు వచ్చానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు తనకు క్లీన్‌చిట్ ఇచ్చిందని తెలిసిన తర్వాత, ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. గత మూడు సంవత్సరాలుగా తనపై జరిగిన దుష్ప్రచారానికి, అవమానకర విమర్శలకు ఈ తీర్పుతో తెరపడిందని ఆమె పేర్కొన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే తనపై ఈ అక్రమ కేసు పెట్టారని ఆమె మండిపడ్డారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నేడు నిజమైందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. లిక్కర్ కేసులో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టు తేల్చిందని ఆమె వెల్లడించారు. రాజకీయ కారణాలతోనే తనను ఇబ్బంది పెట్టారని ఆమె ఆరోపించారు. ఈ లిక్కర్ కేసును ప్రజలు ఎవరూ నమ్మలేదని ఆమె తెలిపారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాను మొదటి నుంచి చెబుతున్నదే నేడు నిజమైందని ఆమె స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం ఏమాత్రం వమ్ము కాలేదని ఆమె పేర్కొన్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడం దేవుడిచ్చిన వరంగా తాను భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. లిక్కర్ కేసు అనేది ఒక ముందస్తు ప్రణాళికతో కూడిన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు.

### - మానసికంగా హింసకు గురయ్యాను..

లిక్కర్ స్కాం కేసును అడ్డం పెట్టుకుని తనపై రకరకాలుగా మాట్లాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనను మానసికంగా హింసించిన వారు ఇప్పుడు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విపక్షాలను వేధించడానికి దర్యాప్తు సంస్థలను ఒక సాధనంగా వాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు. కోర్టు తీర్పు రాకముందే కొందరు తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆమె గుర్తు చేశారు. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని ఇప్పుడు పూర్తిగా నిరూపితమైందని ఆమె వెల్లడించారు. ఈ కేసులో అసలు ఏం జరిగిందో ఇప్పుడు అందరికీ ఒక స్పష్టత వచ్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. తన తల్లిదండ్రులు, అత్తమామలు, కుటుంబ సభ్యులు తనకు కొండంత అండగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. నాడు కేసీఆర్‌ను, అప్పటి బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడం కోసమే తనను ఈ కేసులోకి లాగారని ఆమె వ్యాఖ్యానించారు. తనను మూడు సంవత్సరాల పాటు నానా మాటలు అన్నారని ఆమె తెలిపారు. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేసి వేధించారని ఆమె చెప్పారు. తన కుటుంబం గత కొన్ని నెలల పాటు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించిందని ఆమె వివరించారు. కోర్టు కేసు సమయంలో తనతో ఉన్న వారిని ఎప్పటికీ మర్చిపోనని ఆమె స్పష్టం చేశారు. తీర్పు వెలువడిన వెంటనే 'సత్యమేవ జయతే' అని తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.



# కల్వకుంట్ల కవితకు క్లీన్ చిట్

- ఆమెతో మొత్తం 23 మందికి ఊరట
- లిక్కర్ స్కాం కేసును కొట్టేసిన ఢిల్లీ కోర్టు

- చార్జీషీటుకు, సమర్పించిన ఆధారాలకు పొంతనలేదని సీబీఐకి అక్షింతలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం విధానం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. శుక్రవారం ఈ కేసును విచారించిన ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆమెతో పాటు మిగతా 23 మందిపై సీబీఐ మోపిన అభియోగాలన్నింటినీ కొట్టివేస్తూ క్లీన్ చిట్ ఇచ్చింది. చార్జీషీటుకు, సమర్పించిన ఆధారాలకు పొంతనలేదని సీబీఐపై అక్షింతలు వేసింది. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ మద్యం పాలసీ రూపకల్పనలో అవినీతి జరిగిందని, సౌత్ లాబీ ప్రతినిధిగా కవిత వంద కోట్ల రూపాయల కిక్ బ్యాగులు చెల్లించారని సీబీఐతోపాటు పలు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ఈ క్రమంలోనే 2024 మార్చిలో ఈడీ ఆమెను హైదరాబాద్‌లో అరెస్టు చేయగా ఐదు నెలల పాటు తీహార్ జైలులో ఉండాల్సి వచ్చింది. అయితే సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో నేరపూరిత కుట్రకు సంబంధించి ఎలాంటి పక్కా ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. మనీ ట్రయల్‌కు సంబంధించి విచారణ సంస్థలు చూపిన సాక్ష్యాలు బలంగా లేవని పేర్కొంటూ న్యాయమూర్తి జితేంద్ర సింగ్ ఈ సంచలన తీర్పును వెలువరించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసును సృష్టించారని కోర్టు అభిప్రాయపడుతూ కవితతో పాటు ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలను సైతం నిర్దోషులుగా ప్రకటించింది.



# న్యాయమే గెలిచింది !

- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- లిక్కర్ స్కాం కేసులో తన సోదరి కవితకు క్లీన్ చిట్ పై ఆసక్తికర వ్యాఖ్యలు



అక్షరదర్బార్, హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తన సోదరి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కోర్టు క్లీన్‌చిట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కవితకు ఎట్టకేలకు న్యాయం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్ అనేది కేవలం రాజకీయ ప్రేరేపితమైనదని, దీని ఆధారంగానే ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూలదోశారని ఆయన విమర్శించారు. తెలంగాణలో సైతం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీయడానికే ఈ కేసును అస్త్రంగా వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులపై నమోదైన ప్రతి కేసు తప్పుడుదేనని, భవిష్యత్తులో అవన్నీ రాజకీయ కుట్రలని తేలుతాయని కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం బయటకు రానంత వరకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అవాస్తవ ఆరోపణలు చేస్తూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా కొన్ని మీడియా సంస్థలు కథనాలను అల్లాయని ఆయన విమర్శించారు. ఆరోపణలే నిజాలుగా చలామణి కావడం దురదృష్టవశాత్తు దేశంలో ఒక కొత్త ప్రమాణంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా కథనాలు వాస్తవాలను కనుమరుగు చేసేలా ప్రయత్నించినా, చివరికి న్యాయమే గెలుస్తుందని ఈ తీర్పు ద్వారా నిరూపితమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

# త్వరలోనే 'వరంగల్ సూపర్' సేవలు

### వరంగల్ ఎంపీ కడియం కావ్య



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు. 24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్రరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ రఘునాథస్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్ ఉన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల గడువు

### మరో రెండు నెలలు పొడిగింపు

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ శుక్రవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ కార్డుల గడువు ఫిబ్రవరి 28తో ముగియాల్సి ఉండగా, దానిని ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల (డీఎంఏసీ) ఏర్పాటు ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటం, కొత్త కార్డుల జారీకి సమయం పట్టే అవకాశం ఉండటంతో జర్నలిస్టులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, కమిటీ చైర్మన్లకు సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఈ మేరకు లేఖ రాశారు. జిల్లా జర్నలిస్టు అక్రెడిటేషన్ కార్డులు ఏప్రిల్ నెలాఖరు వరకు అమలులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది వర్కింగ్ జర్నలిస్టులకు తమ విధి నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినట్లయింది.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915